సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి ...

బుధవారం 12 ఫిబ్రవరి 2025 , పేజీలు 04

అదిలాబాద్ - మంచిర్యాల
సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్

### స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో

# సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

రాబోవు సర్పంచ్, వార్డు సభ్యులు, ఎం.పి.టి.సి.,జెడ్.పి.టి.సి.స్థానిక సంస్థల ఎన్నికలలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, ఎస్.సి.కార్పొరేషన్ ఈ.డి.,దండేపల్లి మండల ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్‌లతో కలిసి స్టేజ్-1, 2 ఆర్.ఓ.లు, స్టేజ్-1ఎ.ఆర్.ఓ.,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి,హ్యాండ్ బుక్ నిర్వహణ,ఎన్నికల ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం ( మిగితా 2లో )

---

### వేదమంత్రోచ్ఛరణల నడుమ కన్నుల పండుగగా

# శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ,11 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్‌లో వేద మంత్రోచ్ఛరణల నడుమ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జాతరలో భాగంగా మొదటి రోజున నిర్వహించిన అలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి జిల్లా కలెక్టర్ దంపతులు హాజరై పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో కొలువై ఉండడం జిల్లా ప్రజల అదృష్టమని అన్నారు. స్వామి కళ్యాణ మహోత్సవానికి ఆలయాన్ని విద్యుత్ దీపాలు, కొబ్బరి, మామిడి ఆకుల తోరణాలు, కనువిందు చేసే వివిధ రకాల పూలతో శోభాయమానంగా ముస్తాబు చేయడం జరిగిందని, వేడుకలలో భాగంగా వెంకటేశ్వర స్వామి, అలివేలుమంగ, పద్మావతి దేవతామూర్తులను అందంగా అలంకరించడం జరిగిందని తెలిపారు. జాతరలో పాల్గొనేందుకు ఇతర జిల్లాలతో పాటు పక్క రాష్ట్రాల నుండి అశేష జనవాహిని హాజరవుతుందని, ఈ క్రమంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు, జాతర కమిటీ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యుల సమన్వయంతో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో వేద పండితులు దుద్దిల్ల నారాయణ శర్మ, ధీరజ్ శర్మ, ఆలయ అర్చకులు గణేష్, దినేష్ శర్మ లు వేదమంత్రాలతో పూజలు నిర్వహించగా భక్తుల కరతాళ ధ్వనులు, భాజా భజంత్రీలు, ముత్యాల తలంబ్రాలతో స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా జరిగిందని తెలిపారు. ఈ నెల 11, 12 , 13 తేదీలలో జరగనున్న జాతర కొరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, త్రాగునీరు, పార్కింగ్, విద్యుత్తు, భారీ కేడ్లు, బందోబస్తు, అత్యవసర సేవలు, వైద్య శిబిరాలు, తాత్కాలిక మూత్రశాలలు తదితర సౌకర్యాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాతరకు హాజరయ్యే భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకుని సురక్షితంగా వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి.చిత్తరంజన్ దంపతులు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీనివాస్, రెబ్బెన మండల తహసిల్దార్ రామ్ మోహన్, ఆలయ ఈ.ఓ.బాపు రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





---



### అక్రమ రవాణకు పాల్పడితే

# కఠిన చర్యలు తప్పవు

**7.5 లక్షల విలువ చేసే 208 క్వింటాళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యం స్వాధీనం**

- మూడు వాహనాలు సీజ్
- సంబంధిత రేషన్ డీలర్ల పై చర్యలకు ఆదేశం
- నేరుగా సమాచారం అందించండి
- చర్యలు తప్పక తీసుకుంటాం
- ఎస్పి డివి శ్రీనివాస్

2లో



---

### తీరనున్న గుండాల రోడ్డు కష్టాలు

### - గుండల రోడును పరిశీలించిన వైల్డ్ లైఫ్ పిసిసిఎఫ్ ఏలు సింగ్ మేర్ ఐఎఫ్ఎస్

**తిర్యాని ఫిబ్రవరి 11 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలలోని రొంపల్లి నుండి గుండాల వరకు రోడ్డు నిర్మిస్తే వన్యప్రాణులకు ఇబ్బందులు కలగకుండా ఉండడానికి అనిమల్ ప్యాసేజ్ గుర్తించి నిర్మాణం చేపట్టడం కోసం మంగళవారం రోజున వైల్డ్ లైఫ్ పిసిసిఎఫ్ ఏలు సింగ్ ఐఎఫ్ఎస్ రొంపల్లి నుండి గుండాల వరకు రోడ్డును పరిశీలించారు. వన్యప్రాణులకు ఎలాంటి ఆటంకం కలగకుండా రోడ్డు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుశాంత్ సుఖదేవ్ఐఎఫ్ఎస్ కాగజ్ నగర్, చిన్న విశ్వనాథ్ బూస రెడ్డి ఐఎఫ్ఎస్ టి వేణు బాబుఏస్ఎఫ్ఎస్, తిర్యానీ, గిన్నె దారి, రేంజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



---

### మిస్ లీడింగ్ అడ్వర్టైజ్ మందులను

# విక్రయిస్తే కఠిన చర్యలు

### - డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

మిస్ లీడింగ్ అడ్వర్టైజ్మెంట్ ఉన్న మందులను విక్రయించరాదని, నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డ్రగ్ ఇన్స్పెక్టర్ అశ్విని అన్నారు. జిల్లాలోని కాగజ్ నగర్ లో సోడియం ఫాస్ఫేట్ ఎనిమ బి. పి. 100 మి. లీ. ను డి. ఎం. ఆర్. ఓ. ఎ. చట్టం 1954 ప్రకారం ఫీజ్ చేయడం జరిగిందని తెలిపారు. లేబుల్స్ పైన మూర్ఛ రోగానికి పనిచేస్తుందని ముద్రించడం జరిగిందని, డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ అబ్జేషనల్ అడ్వర్టైజ్ చట్టం ప్రకారం ఈ వ్యాధికి చికిత్స చేయడం మిస్ లీడింగ్ అని, ఇలా లేబుల్స్ పై ముద్రించిన సంబంధిత మధ్యప్రదేశ్ లోని బండారి ల్యాబ్స్ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



---

# ఎమ్మెల్సీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**

ఎమ్మెల్సీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు, నిబంధనలు తదితర అంశాలపై ఎన్నికల అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు ఎన్. రవి, లింబాద్రి ఎన్నికల ముందు, ఎన్నికల పోలింగ్, ఎన్నికల తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు శిక్షణ ఇచ్చారు.



సూర్య బుధవారం 12 ఫిబ్రవరి 2025

### అక్రమ రవాణకు పాల్పడితే

# కఠిన చర్యలు తప్పవు

### - జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్

**సిర్పూర్ (టి) ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**

అక్రమ రవాణా లకు పాల్పడిన, అక్రమ వ్యవహారాల్లో సహకరించిన ఎలాంటి వారిని ఉపేక్షించ కుండ కఠిన చర్యలు తీసుకుంటానని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ అన్నారు. సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మంగళవారం నిర్వహించిన పత్రిక సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న మూడు వాహనాలను ఫీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.మూడు వాహనాల్లో 7.5 లక్షల విలువచేసే 208 క్వింటాళ్ల (20,800 కేజీలు) బియ్యాన్ని పట్టుకొని మూడు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఇషాక్ అహ్మద్, మహమ్మద్ కలీం ఏ సల్మాన్, సయ్యద్ ఆరిఫ్ అనే ముగ్గురు డ్రైవర్లు అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. అక్రమ రవాణా కు ఉపయోగించిన వాహనాల యజమానులు మహమ్మద్ రజిక్, రహమాన్, సయ్యద్ ఆరిఫ్ గా గుర్తించామని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. బీద ప్రజలకు అందించవలసిన రేషన్ బియ్యాన్ని కొందరు రేషన్ డీలర్లు అక్రమ వ్యాపారానికి సహకరించడంతో అక్రమ వ్యాపారం జోరుగా సాగుతుంది. అలాంటి రేషన్ డీలర్ల పై చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశించారు.కరీంనగర్, మంచిర్యాల్ , బెల్లంపల్లి, కాగజ్నగర్ తదితర ప్రాంతాల నుండి ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని కాగజ్నగర్ లోని కొన్ని చోట్ల నిల్వ చేసి జోరుగా మహారాష్ట్రకు అక్రమ వ్యాపారాలను నిర్వహిస్తున్నారని, పత్రిక విలేకరులు ఎస్పీ దృష్టికి తీసుకురాగా, అక్రమాలకు పాల్పడే ఇలాంటి వారి సైతం ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. సరిహద్దులను మహారాష్ట్ర లో బియ్యం కొనుగోలు చేసే వ్యక్తులపై



సైతం చర్యలకు ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. కాగజ్నగర్ లో వరస దొంగతనాల పై ప్రత్యేక దృష్టి , జిల్లా మొత్తంలో పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ని ముమ్మరం చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉంటున్నారని ఎస్పి అన్నారు. నేరుగా సమాచారం అందించండి తక్షణం చర్యలు తీసుకుంటారని ఈ సందర్భంగా ఎస్పీ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ గా అందరి సహకారంతోనే అక్రమాలను అరికట్టి ,అభివృద్ధికి అందరు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కౌటాల సిఐ ముఖ్యం రమేష్,సిర్పూర్ ఎస్సై కమలాకర్ పాల్గొన్నారు. ఈ ఆపరేషన్లు చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్స్ శశికాంత్, శరత్, సురేష్, పవన్ లను అభినందిస్తూ ప్రత్యేక రివార్డులు అందజేశారు.

# నీటి ట్యాంకర్ ను ఢీ కొట్టిన లారీ

### - రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

**మందమర్రి ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలం అందుగులపేట సమీపంలోని 363 జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నీటి ట్యాంకర్ ను వెనుక నుండి లారీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలపాలైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. అందుగులపేట సమీపంలోని పెట్రోల్ బంక్ ముందు గల జాతీయ రహదారిపై చెట్లకు నీరు పోస్తున్న వాటర్ ట్యాంకర్ లారీని బెల్లంపల్లి నుండి మంచిర్యాల వైపు వెళ్తున్న లారీ అతి వేగంగా రావడంతో అదుపుకాలేక వెనుక నుండి బలంగా ఢీకొట్టగా లారీ క్యాబిన్ లో ఇరుక్కొని డ్రైవర్ బూడిద కనకయ్య లారీలోనే మృతి చెందగా మృతదేహాన్ని బయటకు తీసేందుకు 363 జాతీయ రహదారి సిబ్బంది చాల శ్రమించాల్సి వచ్చింది. ప్రమాదంలో మృతి చెందిన లారీ డ్రైవర్ బూడిద కనకయ్య (40) పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని కన్నాల బసంత్ నగర్ నివాసిగా గుర్తించారు. వాటర్ ట్యాంకర్ ను లారీ బలంగా ఢీకొట్టడంతో జాతీయ రహదారి డివైడర్ల మధ్య నాటిన మొక్కలకు నీరు పట్టిస్తున్న ట్యాంకర్ పల్టీలు కొట్టి మందమర్రి వైపు వెళ్ళే రహదారిపై వచ్చి పడింది. ఆ సమయంలో ఎదురుగా అటు వైపు ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. నీటి ట్యాంకర్ పల్టి కొట్టిన ప్రమాదంలో జాతీయ రహదారి మధ్యన నాటిన మొక్కలకు నీరు పోస్తున్న జాతీయ రహదారి కార్మికుడు మందమర్రి పట్టణానికి చెందిన మాదాసు తిరుపతి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడిని చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పదోవ తారీఖున పెద్దపల్లి జిల్లాలోని ఎన్టిపిసి నుండి, ఏపి 30టిడబ్ల్యూ 5468 అను లారీపై జిప్సం లోడ్ నింపుకొని మలిగడ్ మహారాష్ట్రకు వెళ్లి అన్లోడ్ చేసి, తిరిగి కాళీ లారీతో వచ్చే క్రమంలో మందమర్రి మండలం అందుగుల పేట గ్రామ శివారులో జాతీయ రహదారి 363 పై మొక్కలకు నీళ్లు పడుతున్న వాటర్ ట్యాంకర్ సిబ్బంది సరియైన జాగ్రత్త చర్యలు తీసుకొకపోవడం వల్లనే అట్టి ట్యాంకర్ ను ఢీ కొట్టి తన సోదరుడు మృతి చెందాడని మృతుని సోదరుడు పిర్యాదు చేశాడని పోలీసులు తెలిపారు. ప్రమాద సమాచారం అందుకున్న పట్టణ ఎస్సై రాజశేఖర్ తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుణ్ణి, మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్సై ఎస్ రాజశేఖర్ తెలిపారు.



### స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మొదటి పేజీ తరువాయి...**

నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని,ఈ క్రమంలో విధులు నిర్వహించే అధికారులు తమకు అందిస్తున్న శిక్షణను ఏకాగ్రత్తతో నేర్చుకోవాలని,ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి గడువు ముగిసేంత వరకు అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలో నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో మంచిర్యాల, బెల్లంపల్లి డివిజన్లలో 16 మండలాలు,2 వేల 680 వార్డులు, 306 గ్రామపంచాయతీలు, 47 క్లస్టర్లు, 129 ఎం.పి.టి.సి., 16 జెడ్.పి.టి.సి.లుగా ఎన్నికలు జరుగుతాయని, సర్పంచ్, ఎం.పి.టి.సి. స్థానాలకు గులాబి రంగు బ్యాలెట్ పేపర్, జెడ్.పి.టి.సి.,వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో భాగంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, జోనల్, ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్, సహాయకులు ఇతర సిబ్బందిని నియమించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఫారాలు, కవర్లు, పోలింగ్



సామాగ్రి అవసరమైన మేరకు సమకూర్చడంతో పాటు అదనంగా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలో ఏర్పాటు చేసిన 31 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రూట్, జోనల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులను పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల రోజు ముందు, ఉదయం పది గంటలకు ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు నిర్ణీత ప్రదేశానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రిని సరి చేసుకోవాలి అన్నారు. పేపర్ సామాగ్రిలో ముద్రణ లోపం, చిరిగిపోయిట్లు ఉన్న వాటిని తిరిగి వెనక్కి ఇచ్చి, వేరే సామాగ్రిని తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాల పోస్టర్లు, ఓటర్లకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటర్లు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమచేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి, 18 సంవత్సరాల నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి







రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామాగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), కిషోర్ కుమార్, నిర్మల్, భైంసాల ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కలిగి ఉండాలి. హెచ్ఐవో రవిదాస్

**వాంకిడి ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

కుష్టు వ్యాధి లక్షణాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి రవిదాస్ అన్నారు. మంగళవారం వాంకిడి మండలంలోని ఖిరిడి, ఖమాన గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మంపై రాగి, గోదుమ రంగులో మచ్చలు ఉండి, స్పర్శ %×% లేకుంటే వెంటనే ఆసుపత్రిలో చేరాలని సూచించారు. మొదట్లోనే వ్యాదిని గుర్తిస్తే మల్టీ డ్రగ్ థెరఫీ ద్వారా ఆరు నెలల్లో నయం చేయవచ్చని, శరీరంపై ఆరు కంటే ఎక్కువ మచ్చలు ఏర్పాడితే 12 నెలలు మాత్రలు వాడాల్సి వస్తుందని తెలిపారు. వ్యాది లక్షణాలను గుర్తించడంలో ఆలస్యం చేస్తే అంగవైకల్యానికి దారి తీస్తుందని అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కుష్టు వ్యాదిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎలెచపి సౌమ్య, ఏఎన్ఎం కృష్ణ కుమారి, ఆశ లక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో
## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు.

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్ :**
పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 57వ వర్ధంతిని పురస్కరించుకొని, మంగళవారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో పట్టణ శాఖ అధ్యక్షులు అమిరిశెట్టి రాజు కుమార్ ఆధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ



సందర్భంగా పట్టణ అధ్యక్షులు అమిరిషెట్టి రాజుకుమార్ మాట్లాడుతూ ఏకాత్మత, మానవత సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వ్యక్తి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు.అట్టడుగున వున్న మానవుడు ఐచ్ఛిక సుఖాలతో వర్ధిల్లి,ఆధ్యాత్మిక దృష్టి తో మానవ సేవ చేయడమే సరైన జీవన విధానం అని పేర్కొన్నారు.విదేశీ వస్తువులపై ఆధార పడితే నవభారత నిర్మాణం సాధించలేమని, స్వదేశీ ఉత్పత్తులు ప్రోత్సహించి దేశ ఆర్థిక ప్రగతికి పునాదివేయాలని పండిత్ దీన్ దయాల్ కోరారు అని అన్నారు.దిన్ దయాల్ సాధారణ కుటుంబంలో జన్మించి ఇంతటి స్థాయికి ఏదిగారు అన్నారు.కొంతమంది మరణించే వరకు జీవిస్తారు కానీ,కొద్ది మంది మాత్రమే మరణం తర్వాత కూడా జీవిస్తారు. వారిలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఒకరని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముదాం మల్లేష్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పల్లి రాకేష్,ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు బొద్దున మల్లేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి మల్ల అశోక్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నాగుల రాజన్న,పట్టణ అధ్యక్షులు దేవరకొండ వెంకన్న,యువమోర్చా నాయకులు చిరంజీవి,తరుణ్ సింగ్,జగజిత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగేష్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**జన్నారం, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన పూదరి నాగేష్ కుటుంబానికి గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోగుచేసిన లక్ష రూపాయల నగదును



మంగళవారం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గల్ఫ్ సభ్యుల నుండి 80వేలు, చింతగూడ గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 20వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గల్ఫ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

**నస్పూర్, ఫిబ్రవరి 1, సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్ పట్టణంలోని శ్రీ రెయిన్ బో పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. మంగళవారము వైజ్ఞానిక ప్రదర్శన మండల విద్యాధికారి దామోదర్, విద్యార్థులు తయారుచేసిన పలు నమూనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి, ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడతాయి అన్నారు. ప్రదర్శన లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రజిని, కస్పాండెంట్ అమ్మన్ ప్రసాదులు మాట్లాడుతూ, వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో విషయపరిజ్ఞానం పొందడానికి, జ్ఞాన సంపాదనకు తోడ్పడుతుందని అన్నారు. తల్లిదండ్రులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




### భూ సంబంధిత సమస్యల
# పరిష్కారానికి సత్వర చర్యలు
### రెవెన్యూ, పోలీసు శాఖలకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకై 'స్పందన' ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**
భూ సంబందిత సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం నిర్మల్ పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ,





పోలీసు శాఖలకు సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకై ఏర్పాటు చేసిన 'స్పందన' ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పలు రెవెన్యూ,పోలీసు కేసులతో ముడిపడి ఉన్న భూ సమస్యల పరిష్కారానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, పోలీస్ శాఖలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి రెవెన్యూ, పోలీసు అధికారులకు పలుకీలక సూచనలు చేశారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా భూ సమస్యలకు సంబంధించి అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ స్పందన కార్యక్రమం ద్వారా జిల్లాలో చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న పలు భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందిన వెంటనే అవసరమైన చోట హద్దులు గుర్తించుటకు రెవెన్యూ, పోలీసు అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో వెళ్లి భూ హద్దులను గుర్తించాలన్నారు. పోలీసు శాఖతో ముడిపడి ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి మంగళవారం తహసీల్దార్ కార్యాలయాల్లో రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు.ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలపై ఫిర్యాదులను అందించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రాజేష్ మీనా,ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ రాజు, రెవెన్యూ, పోలీసు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### నేతకాని మహార్ కులానికి ప్రత్యేక
## కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని సిఎం హామీ
### - సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన
### నేతకాని మహార్ సంక్షేమ సంఘం నాయకులు

**మందమర్రి, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.**
నేతకాని మహర్ కులానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, జిల్లా అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు సునార్కర్ రాంబాబు నేతకాని లు మంగళవారం హైదారాబాద్ లో కలిశారు. సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యి షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికపై సిఎం తో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా, నేతకాని మహార్ కులాలకు మేలు చేయాలనే మంచి ఉద్దేశంతో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఎస్సీ



ఉపకులాల వర్గీకరణకు ఎలాంటి న్యాయ పరమైన చిక్కులు ఎదురు కావొద్దన్న ఆలోచనతో ప్రక్రియను చట్టబద్ధంగా ముందుకు తీసుకువెళ్లామని, నేతకాని మహర్ కులానికి అన్యాయం జరగదని, ఖచ్చితమైన న్యాయం చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని వారు తెలిపారు.

### నూతన డైరెక్టర్లను సన్మానించిన
# ఏఐటీయూసీ నాయకులు

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్:**
సింగరేణి సంస్థలో నూతనంగా ఎన్నికైన ఇద్దరు డైరెక్టర్లను సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్



ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మంగళవారం హైదరాబాదులో నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ ఆపరేషన్ ఎల్.వి సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు,లను కలిసి వారిని సన్మానించి పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడకు కార్మికుల సంక్షేమం కొరకు కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## నాయి బ్రాహ్మణ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.**
రామకృష్ణాపూర్ పట్టణంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో మంగళవారం మందమర్రి మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



మండల అధ్యక్షులుగా కందికొండ వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా తూముల శ్రీనివాస్, కోశాధికారిగా ముత్యాల సదానందం, ఉపాధ్యక్షులుగా దాగం తిరుపతి, ఆవుదుర్తి శంకర్, గౌరవ అధ్యక్షులుగా మందపల్లి సత్యనారాయణ,ఎనగందుల లింగయ్య, గౌరవ సలహాదారులుగా చిప్ప బత్తుల రాజమౌళి,కంది లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శులుగా తూముల భవిష్యత్, ముత్యాల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా శ్రీగాది శ్రీకాంత్, సురేష్, మందపల్లి మహేందర్, సురేష్, సంపత్, సత్యనారాయణ, కోటేష్ , శరత్ కుమార్, కిరణ్, సతీష్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు సూత్రాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విజిగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు విజ్జి గిరి స్వామి, మందమర్రి పట్టణ అధ్యక్షులు మురారి రవి,ప్రధాన కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

**తిర్యాని ఫిబ్రవరి11 సూర్య మేజర్ న్యూస్**
విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని పీఎంఆర్పి అకాడమీక్ మానిటరింగ్ అధికారి ఉదవ్ కుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చతుర్విధ ప్రక్రియలో ప్రతిభ కలిగి ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు. మధ్యాహ్నం భోజనాన్ని మెనూ ప్రకారం పాటించాలని తెలిపారు. పాఠశాలలో అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అలాగే సమయపాలన పాటించాలని పలు సూచనలను ఉపాధ్యాయులకు చేశారు. కార్యక్రమంలో జిల్లా పీజీ హెడ్మాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నైతం కృష్ణారావు, టి డబ్ల్యూ టి యు కొమురం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సాగర్, ఎస్ఆర్పి యశ్వంత్ రావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కళాకారుల సమ్మేళనంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.

**నిర్మల్ ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ సాంస్కృతిక కళా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ కళలు సాహితీ సంస్కృతి కవులు కళాకారుల సమ్మేళనంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. కళాకారులకు కళా ఉత్సవ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కళాకారులకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చిన గత ప్రభుత్వం, ఆ ప్రభుత్వం తోవ లోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం కళాకారులను ఆదుకోకున్న భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళాకారులను తప్పక ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ కళాకారుల డిమాండ్లను ప్రస్తావించి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హరినాయక్, వొడిసెల అర్జున్, జమాల్, చంద్ర కాంత్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, మండల అధ్యక్షులు మార గంగా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు సాగర్ రెడ్డి, పఠాని నర్సయ్య, విజయ్, గిల్లి విజయ్ తో పాటు ఉమ్మడి అదిలాబాద్ నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్ లో మహాయాగ మహోత్సవం

**నస్పూర్, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణ పరిధిలో జిల్లా కలెక్టర్ కార్యాలయము రోడ్డు సమీపంలో 86వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవముకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీకృష్ణ పిఠాధిపతి కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో, శ్రీ వైష్ణవ అయిత చండీ అతి రుద్రం, శ్రీ సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం, విశ్వశాంతి మహాయాగ మహోత్సవం, ఈనెల 15 నుంచి మార్చి 3 వరకు నిర్వహించుచున్నారు. నస్పూర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా పెద్ద యాగశాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో పదివేల చండీ పారాయణములు, 1000 హోమగుండాలు, ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెలలో వచ్చే మహాశివరాత్రి రోజున విశేష ఏకాదశ రుద్రహోమము, లక్ష పార్థివ లింగార్చణ, కోటి బిల్వార్చన, పుష్పార్చన, శ్రీ ఉమామహేశ్వర దివ్య కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. యాగశాల వద్ద ప్రత్యేకంగా 50 అడుగుల శివలింగము, కోదండ రామాలయం, గోవర్ధనగిరి, శ్రీకృష్ణుని తాత్కాలిక విగ్రహాలు, ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఇచ్చోడ, ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

మండలం ఎఎంసీ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని అధికారులు ప్రారంభించారు. నాపేడ్ వారిచే మార్క్ పెడ్ ఆధ్వర్యంలో పిఎసిఎస్ ద్వారా ప్రభుత్వ మద్దతు ద్వారా క్వింటాలుకు 7550 ధర ఉందని తెలిపారు. రైతులు మార్కెట్ యార్డుకు వచ్చేటప్పుడు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను తీసుకురావాలని సూచించారు. ఏఎంసి కార్యదర్శి రమేష్, అగ్రికల్చర్ ఏవో జాదవ్ కైలాస్, పిఎసిఎస్ సీఈవో రాథోడ్ ఈశ్వర్ ఉన్నారు.

## రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి - పౌర సరఫరాల శాఖ

**నిర్మల్ ప్రతినిధి ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్**

రేషన్ డీలర్లు అందరూ ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని పౌర సరఫరాల అధికారులు ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని పలు రేషన్ దుకాణాలలో పౌర సరఫరాల అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లక్షణచందా, ఖానాపూర్, సోన్, నిర్మల్ గ్రామీణ మండలలాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిర్ణిత సమయాల్లో రేషన్ దుకాణాలను తప్పనిసరిగా తెరిచి ఉంచాలన్నారు. పేదలకు సమయానికి రేషన్ బియ్యాన్ని అందించాలన్నారు. అన్ని రకాల బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని రేషన్ డీలర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. అన్ని రేషన్ దుకాణాల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ఈ తనిఖీలలో టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి, అధికారులు శేఖర్ రెడ్డి, లక్ష్మయ్య, శ్రీనివాస రావు, సుదర్శన్ రెడ్డి, ఎన్ఫోర్స్ మెంట్ డిటీలు కార్తీక్ రెడ్డి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.




## కలమడుగు నర నారాయణ స్వామి దేవస్థానంలో కుంకుమ పూజలు

**జన్నారం, ఫిబ్రవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కలమడుగు శ్రీ నర నారాయణ స్వామి



దేవస్థానంలో మంగళవారం మహిళలు భారీ ఎత్తున పాల్గొని కుంకుమ పూజలు చేశారు. ఈనెల 12న గీతా హవనము, అన్న ప్రసాదము, అలాగే 13న రథోత్సవం ఉంటుందని ఆలయ చైర్మన్ యాదగిరి స్వదేశ్ రావు తెలిపారు. 40వ వార్షికోత్సవ వేడుకలను గ్రామ ప్రజల సహకారంతో ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.

## చదువు పరిసరాల శుభ్రత పై గురుకుల విద్యార్థులకు అవగాహన

**బోథ్, ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలోని (బాలికలు) తెలంగాణ సాంస్కృతిక సారథి కళాజాతి బృందం అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశానుసరం మంగళవారం పాఠశాల విద్యార్థులకు చదువు పరిసరాల శుభ్రత పై అవగాహన కలిగించారు. పాటల రూపంలో పాడుతూ వాటి భావం వివరించారు. చదువు ఎంతటి ప్రాధాన్యత ఉంటుందో వివరించారు. చదువు ప్రతి మనిషికి సంస్కారం జ్ఞానాన్ని ఇస్తుందని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి వ్యాధులు రాకుండా హాయిగా జీవించవచ్చు అని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో గురుకుల కళాశాలలో, కేజీబీవీ లల్లో, ఆదర్శ పాఠశాలల్లో, ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామని కళాజాతి బృందం వారు తెలిపారు. చదువుపై పరిసరాల పరిశుభ్రత పై కళాజాతి బృందాన్ని తెలియజేసిన విధానాన్ని గురుకుల కళాశాల ప్రిన్సిపల్ జి సంగీత అభినందించారు.కలెక్టర్ రాజర్షి షా కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాజాతి బృందం లీడర్ గా చాకటి రవీందర్ కళాకారులు గుంజాల రమేష్ ,గట్టు వెంకట్రావు, మామిడిపల్లి రాజా లింగు, రాథోడ్ శంకర్, నగేష్ ,ఆశిష్ ,నరసమ్మ, మదిరిరాజు, శ్రీలత. మసాలా వైస్ ప్రిన్సిపల్ లత, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ మాధవి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డి ఎం కార్యక్రమంలో సరిగ్గా స్పందించని డి ఎం

**ఇచ్చోడ,ఫిబ్రవరి 11 సూర్య మేజర్ న్యూస్..**

మండలంలోని కోకాస్ మన్నూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే యువ రైతు మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమానికి ఫోన్ చేసి ఉట్నూరు నుండి కిన్వట్ నడుస్తున్న ఆర్టీసీ బస్సు పాతదిగా ఉండడంతో మధ్యలో ఫెయిల్ కావడం వల్ల ప్రయాణికులకు ఇబ్బంది అవుతుందని.. వేరే ఏదైనా బస్సును ఆ రూట్లో పంపించాలని కోరగా డి ఎం మాట్లాడుతూ డిపోలో ఉన్న బస్సులే పంపిస్తాం. కొత్త బస్సును మేము కొని పంపియలేం కదా అని మాట్లాడడం జరిగిందని శ్రీకాంత్ అనే యువ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## మాంగ్ కులస్థులను ఎస్సీ వర్గీకరణ లో మాదిగల తోనే (గ్రూప్–2) కొనసాగించాలి.

**బోథ్, ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

సోనాల మండల కేంద్రంలో ఎస్సీ వర్గానికి చెందిన మాంగ్ కులస్తులు సోనాల ఎమ్మార్వో మల్లేష్ కి వర్గీకరణ కు సంబంధించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు తాము ( మాంగ్ కులస్థులు ) ఇంతకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2001–2004 లో కొనసాగిన వర్గీకరణలో మాదిగ కులస్థులతో పాటు గ్రూప్–బి లోనే ఉన్నామని,కాని ఇప్పటి నివేదికలో తమను మాదిగలతో పాటు గ్రూప్–2 లో కాకుండా గ్రూప్–1లో చేర్చడంతొ మాంగ్ సమాజానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు.సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మాదిగ సోదరులతో సమానంగా ఉన్న తమను, తరతరాలుగా మాదిగ సోదరులతో పాటు సమాన వృత్తి, డప్పు కొట్టడం, చెప్పులు కుట్టడం చేశామని, ఇప్పటికి అదే వృత్తిలో కొనసాగుతున్నామని,కావున తమ పై దయతలంచి తమను (మాంగ్ కులసుల్ని) గ్రూప్–1 లో కాకుండా మాదిగ సోదరులతో పాటు గ్రూప్–2లో చేర్చడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మా కులస్థుల ఆవేదన తెల్పగలరని ఎమ్మార్వో మల్లేష్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన -ఆత్మహత్యల నివారణ పై అవగాహన కార్యక్రమం -భైంసాలో భారీగా హాజరైన పాఠశాల విద్యార్థులు

**భైంసా,ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు భైంసా పట్టణంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కల్యాణ మండపంలో మాదకద్రవ్యాల నిర్మూలన–ఆత్మహత్యల నివారణ అనే అంశముపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ దామోదర రెడ్డి,విశిష్ట అతిథులుగా డాక్టర్ నాగేష్,డాక్టర్ రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ముధోల్ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ చైర్మన్ డాక్టర్ సాప పండరిని అభినందించారు.అనంతరం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ గంజాయి,గుట్కా,బీడీ,సిగరెట్,ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాల వల్ల కాలేయం, ఊపిరితిత్తులు,జీర్ణ వ్యవస్థ, కిడ్నీలు చెడిపోయి అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని, ఆర్థికంగా,శారీరకంగా,మానసికంగా కృంగిపోతారని తెలిపారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన అనే అంశం పైన వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథుల ద్వారా బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్,జిల్లా డైరెక్టర్ ఠాకూర్ దత్తు సింగ్,ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్,సిందే ప్రేమనంద్,సట్ల పోతన్న, మారుతీ పటేల్,ఉపాధ్యాయులు దాదాపు 800 వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాలి మహా సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక

**ఆదిలాబాద్ ఫిబ్రవరి 11,సూర్య మేజర్ న్యూస్**

అఖిల భారతీయ మాలి మహా సంఘం జాతీయ అధ్యక్షులు విలాసరావు పాటిల్ అధ్యక్షతన సోమవారం జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర జిల్లా యువజన మహిళా కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షునిగా నాలుగవసారి సుకుమార్ పెట్టుకులే ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సురేష్ గురునులే బేల మండల్, నారాయణ గురునులే వాంకిడి మండల్ ఎన్నికైనారు.రాష్ట్ర కోశాధికారిగా సతీష్ గురునూలే ఆదిలాబాద్ ఏకగ్రీవంగా ఎన్నికగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రామకృష్ణ బెజ్జూర్ ఎన్నికయ్యారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలుగా వినోద నాగోషి హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఉజ్వల ఉమేష్ రావు డోలే, ప్రధాన కార్యదర్శిగా వనిత చౌదరి, ఉపాధ్యక్షురాలుగా కోట్రంగి గోదావరి, కోశాధికారిగా లక్ష్మీ షిండే, సాంస్కృతిక కార్యదర్శిగా లీనా అంబేకర్, సంయుక్త కార్యదర్శిగా గంగుతాయి షిండే, శాలిని ప్రధాన్, కార్యవర్గ సభ్యులుగా మనిషా గురునులే, కల్పన పెట్కులే, స్మిత పెట్కులే, సంగీత గురుణులే, అంజలి పెట్కులే, తాను బాయి తాంసి జన బాయ్ వాడై సంజీవిన షిండేలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షునిగా అడ్వకేట్ ఉమేష్ రావు డోలే ఎన్నికగా కాగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వాడఈ పాండురంగ్ (బెందర, వాంకిడి) ఏకగ్రీవంగా ఎన్నికైనరు. ఉమ్మడి జిల్లా పటేల సంఘం అధ్యక్షునిగా నారాయణ షిండే (కేరమేరి) ఎన్నిక కాగా, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షునిగా నాగోషే శంకర్ (ఆసిఫాబాద్) ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. యువజన విభాగం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షునిగా మొహూర్ల శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగోషిసాగర్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులుగా కోట్రంగి సాగర్, వాడే సుధాకర్ ఎన్నుకోబడ్డారు. జాయింట్ సెక్రటరీగా ముహూర్లి తిరుపతి, సెండే చంద్రశేఖర్, మోర్లే సతీష్, మాందూరి ఉల్లాస్, ప్రచార కార్యదర్శిగా నికోడే రమేష్, ఉపాధ్యక్షులుగా లేనగురి శంకరులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఆదిలాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షునిగా నందకిషోర్ నాగోషి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్ కోట్రంగి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్ ముహూర్లే ,కోశాధికారిగా రమేష్ గూర్నులే , రాందాస్ మోర్లే ఎన్నిక కాగా, కార్యవర్గ సభ్యులుగా అశోక్ నాగోషే, సునీల్ షిండే, దత్త గురుణులే, అశోక్ షిండే, సతీష్ లేనగురి, ఉద్ధవ్ వాడగురే లు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షునిగా విజయ్ వాడగురే, ప్రధాన కార్యదర్శిగా ఉత్తం వాడగురే, ఉపాధ్యక్షుడిగా విట్టల్ కోట్రంగే, సంయుక్త కార్యదర్శిగా అంబాదాస్ షిండే కోశాధికారిగా బండారి ప్రభాకర్, కార్యవర్గ సభ్యులుగా సంతోష్ చౌదరి, రవీందర్ షిండే, బెల్లపు రమేష్, గజానంద్ గురునులే లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.